www.kalamjyothi.com
# కలంజ్యోతి
రేపటి కోసం ఆదివారం 19.01.2025

- సాగుకు బ్యాంక్ నుంచి రూ.3 లక్షల అప్పు
- రుణం చెల్లించలేదని బ్యాంక్ సిబ్బంది వేధింపులు
- బ్యాంక్ లోనే పురుగుల మందు తాగిన బాధితుడు
- బ్యాంక్ ఎదుట మృతుడి బంధువుల ఆందోళన
- రేణుగూడలో అలుముకున్న విషాదం

# దారుణం



## ఆదిలాబాద్ లో అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

**కలంజ్యోతి, నిర్మల్ :** ఆదిలాబాద్ జిల్లాలో దారుణం జరిగింది. పంట కోసం చేసిన అప్పు చెల్లించలేని దుస్థితిలో ఉన్న ఓ రైతు స్థానిక ఐసీఐసీఐ బ్యాంకు అధికారులు వేధింపులు భరించలేక ఆ బ్యాంకులోనే పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడడం సంచలనం రేపింది. మృతుడు జాదవ్ దేవరావుగా గుర్తించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆదిలాబాద్ జిల్లా బేల మండలంలోని రేణుగూడకు చెందిన రైతు జాదవ్ దేవరావ్ సదరు బ్యాంక్ లో రూ.3 లక్షల వరకు అప్పు తీసుకున్నాడు. దాంతో బ్యాంకు అధికారులు అప్పు తీర్చాలని పదే పదే వేధిస్తుండడంతో బ్యాంకుకు వచ్చి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయంపై బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ.. రైతు దేవరావు ను ఒప్పించే ప్రయత్నం చేసినప్పటికీ ఆయన ప్రవర్తన సరిగా లేని కారణంగానే బ్యాంకులో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. మరో వైపు జాదవ్ మృతికి బ్యాంకు సిబ్బందే

మిగతా 2లో





### మావోయిస్టు అగ్రనేత
# దామోదర్ మృతి

- ధృవీకరిస్తూ సౌత్ బస్తర్ డివిజన్ కమిటీ పేరిట లేఖ
- బడే చొక్కా రావుపై రూ.75 లక్షల రివార్డ్
- తెలంగాణ స్టేట్ సెక్రటరీగా, మావోయిస్టు యాక్షన్ టీమ్ల ఇన్‌ఛార్జ్‌గా విధులు
- ఎన్ కౌంటర్ లో మాస్టర్ మైండ్, హిడ్మా తమ్ముడు దేవా మృతి?
- 18 మంది వీర మరణం : సౌత్ బస్తర్ డివిజన్ కమిటీ
- సుమారు 5 వేల మందికి పైగా పోలీసులు అడవిలో బీభత్సం సృష్టించారు
- ట్రాక్టర్లకు, బండ్లకు నిప్పంటించి భయానక వాతావరణం కల్పించారు

2లో





2లో

## మెట్రో గ్రీన్ ఛానల్‌లో
# గుండె తరలింపు

బీజేపీ కార్యకర్త నవీన్ ఉదారతను కొనియాడుతున్న ప్రజలు

## కొండగట్టు ఈఓగా శ్రీకాంత్‌రావు బాధ్యతలు



కలంజ్యోతి, మల్యాల : కొండగట్టు అంజన్న ఆలయ ఈఓగా వరంగల్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ రావు శనివారం బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు ఈఓగా ఉన్న రామకృష్ణారావు హైదరాబాద్ కు బదిలిపై వెళ్లిన వెంటనే, కొండగట్టు ఈవోగా వేములవాడ ఈవో కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతం శ్రీకాంత్ రావు పూర్తి స్థాయి ఈవోగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఈవో స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే ఆలయ పరిసరాల్లోని లడ్డు తయారీ కేంద్రం, కౌంటర్ నిర్వహణ, క్యూ లైన్లలో భక్తులకు సంబంధించిన సౌకర్యాలను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా స్వామి దర్శనం ప్రతి భక్తుడికి ప్రశాంతంగా అందేలా చూస్తానని తెలిపారు.

## మెట్రో గ్రీన్ ఛానల్‌లో
# గుండె తరలింపు

**కలంజ్యోతి, హైదరాబాద్:**

హైదరాబాద్ మెట్రో రైల్ గ్రీన్ ఛానల్ ఏర్పాటు ద్వారా గుండెను (హార్ట్) మరో ఆసుపత్రికి కేవలం 13 నిమిషాల్లోనే చేర్చారు. జనవరి 17 రాత్రి 9.30 గంటలకు ఎల్బీనగర్ కామినేని ఆసుపత్రి నుంచి లక్డీకాపూల్ లోని గ్లోబల్ ఆసుపత్రికి మెట్రోరైల్ లో వైద్యులు గుండెను సురక్షితంగా తరలించారు. అయితే గుండెను తరలించే ముందు మెట్రో అధికారులు అన్ని జాగ్రత్తలు, ఏర్పాట్లు ముందుగానే చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం మోటకుందూరు గ్రామానికి చెందిన మల్గా నవీన్ బీజేపీ కార్యకర్త ప్రమాదంలో మృతి చెందాడు. ఇతను గుండెను దానం చేయాలని గతంలోనే నిర్ణయించుకోవడంతో ఆసుపత్రి యాజమాన్యం, కుటుంబ సభ్యుల సహకారంతో గ్రీన్ మెట్రో ఛానల్ ను ఏర్పాటు చేసి గ్లోబల్ ఆసుపత్రిలో అవసరం ఉన్న వ్యక్తికి గుండెను అమర్చారు. మల్గా నవీన్ మృతితో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు శోకసంద్రంలో మునిగిపోయారు. గుండెను తరలించే ప్రక్రియను విజయవంతంగా చేపట్టిన వైద్యులు, అధికారుల తీరుపై హర్షం వ్యక్తం అవుతుంది. తాను చనిపోతూ మరో వ్యక్తి జీవితంలో వెలుగులు నింపిన నవీన్ ఉదారతను ప్రజలు కొనియాడుతున్నారు.

## కొండగట్టులో
# భక్తుల రద్దీ

**కలంజ్యోతి, మల్యాల : ప్రముఖ కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు కొండపైకి చేరుకుని అంజన్నను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు. కాగా, ఆలయ అధికారులు భక్తులకు ఇబ్బంది తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు.**



# మావోయిస్టు అగ్రనేత దామోదర్ మృతి

**కలంజ్యోతి, బ్యూరో :**

ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. శుక్రవారం జరిగిన ఎన్ కౌంటర్ లో 17 మంది మావోయిస్టులు మృతిచెందారు. ఈ కాల్పుల్లో మావోయిస్టు పార్టీ కీలక నేత, తెలంగాణ స్టేట్ సెక్రటరీ బడే చొక్కారావు అలియాస్ దామోదర్ మరణించాడు. రెండు రోజుల క్రితం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం కాంకేర్, బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్ కౌంటర్‌లో దామోదర్ మృతి చెందినట్లు మావోయిస్టు పార్టీ ధృవీకరించింది. ఈ మేరకు సౌత్ బస్తర్ డివిజన్ కమిటీ పేరుతో శనివారం లేఖ విడుదల చేసింది. ఈ ఎన్ కౌంటర్లో మృతి చెందిన దామోదర్ స్వస్థలం ములుగు జిల్లా కాల్వపల్లి. ఆయన చిన్నతనంలోనే మావోయిస్టు పార్టీలో చేరిన అంచెలంచెలుగా ఎదిగారు. 30 ఏళ్లుగా మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న దామోదర్ మావోయిస్టు యాక్షన్ టీమ్‌ల ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరిస్తున్నారు. ఆరు నెలల క్రితం ఆయన మావోయిస్టు స్టేట్ సెక్రటరీగా నియమితులయ్యారు. దామోదర్‌పై తెలంగాణలో రూ.25 లక్షలు, ఛత్తీస్‌గఢ్‌లో రూ.50 లక్షలు రివార్డు ఉన్నట్లు తెలుస్తోంది.

**అజ్ఞాతంలో 32 ఏళ్లు!**

1993లో అప్పటి సీపీఐ (ఎంఎల్) పీపుల్‌స్‌వార్ గ్రూపులో ఏటూరునాగారం దళ సభ్యుడిగా చేరిన దామోదర్ తర్వాత ఏటూరునాగారంమహదేవపూర్ ఏరియా కమిటీ కార్యదర్శిగా పనిచేశారు. పార్టీ సిద్ధాంతాలు అమలు చేస్తూ అంచెలంచెలుగా ఎదుగుతూ వచ్చారు. తెలంగాణలో జిల్లాల పునర్విభజన జరగక ముందు కరీంనగర్, ఖమ్మం, వరంగల్ (కేకేడబ్ల్యూ) డివిజన్ కమిటీ కార్యదర్శిగా పనిచేశారు. అనంతరం 201617లో జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, పెద్దపల్లి (జేఎండబ్ల్యూపీ) డివిజన్‌ను ఏర్పాటు చేసి, దానికి కార్యదర్శిగా కూడా దామోదర్ పనిచేశారు. 2019లో జేఎండబ్ల్యూపీ డివిజన్ కార్యదర్శి బాధ్యతల నుంచి పార్టీ తప్పించి రాష్ట్ర కమిటీలోకి తీసుకుంది. రాష్ట్ర యాక్షన్‌టీమ్ కమిటీ కమాండర్‌గా పదోన్నతితో నియమించింది. ఉత్తర తెలంగాణలోని ఖమ్మం, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో దామోదర్‌కు గట్టి పట్టుండటంతో పాటు పార్టీతో రెండు దశాబ్దాలకు పైగా అనుబంధం ఉంది. దీంతో ఆయన వైపే పార్టీ కేంద్ర నాయకత్వం మొగ్గు చూపినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. దామోదర్‌పై సుమారు 75కి పైగా కేసులు ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం దామోదర్‌పై రూ.25 లక్షల రివార్డు కూడా ప్రకటించింది.

**18 మంది వీర మరణం :**
**సౌత్ బస్తర్ డివిజన్ కమిటీ**

దండకారణ్యంలో సమాంతర ప్రభుత్వాన్ని నడపడంలో తనదైన ముద్ర వేసుకున్న మావోయిస్టు నేత.. ములుగు జిల్లా కాల్వపల్లి గ్రామానికి దామోదర్ అలియాస్ బడే చొక్కారావు(50) బుధవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందినట్లు సౌత్ బస్తర్ డివిజన్ కమిటీ కార్యదర్శి గంగ శనివారం లేఖ ద్వారా తెలిపారు. ఎన్‌కౌంటర్‌లో మొత్తం 18 మంది కామ్రేడ్లు అమరులయ్యారని, అందులో సెంట్రల్ కమిటీ సభ్యులు, మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి దామోదర్ ఉన్నారని పేర్కొన్నారు. ఆయనతోపాటు హుంగి (పీపీసీఎం), దేవా (పీపీసీఎం), జోగా (పీపీసీఎం), నరసింహారావు (పీపీసీఎం) మృతిచెందినట్టు పేర్కొన్నారు. ఈ ఎన్‌కౌంటర్‌లో 18 మంది వీర సహచరులను



పార్టీ కోల్పోయిందని, వారు చివరి వారికి పోరాడి తుది శ్వాస విడిచారని, ముఖ్యంగా కామ్రేడ్ బడే చొక్కారావు ధైర్య సాహసాలను ప్రదర్శించి పోరాడుతూ అమరుడయ్యాడన్నారు. అతడి మరణం పార్టీకి కోలుకోలేని నష్టాన్ని కలిగించిందని పేర్కొన్నారు. అయితే, ఆయన విప్లవాత్మక వారసత్వం వేలాది మంది కొత్త సహచరులకు స్ఫూర్తినిస్తుందన్నారు. సుమారు 5 వేల మందికి పైగా పోలీసులు అడవిలో బీభత్సం సృష్టించడంతోపాటు ట్రాక్టర్లకు, బండ్లకు నిప్పంటించి భయానక వాతావరణం కల్పించారని లేఖలో పేర్కొన్నారు. కాగా, మాస్టర్ మైండ్, హిడ్మా తమ్ముడు దేవా కూడా ఈ ఎన్‌కౌంటర్‌టో మృతి చెందినట్టు తెలిసింది.



# దారుణం

మొదటిపేజీ తరువాయి

కారణమంటూ.. మృతుడి కుటుంబ సభ్యులు బ్యాంకు ఎదుట ఆందోళనకు దిగారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు బ్యాంక్ వద్దకు చేరుకొని దర్యాప్తు చేపట్టారు.

**విరాలను వెల్లడించిన**
**రూరల్ సీఐ ఫణిదర్**

బ్యాంక్ లో రైతు ఆత్మహత్యపై ఆదిలాబాద్ రూరల్ సీఐ ఫణిదర్ వివరాలు వెల్లడించారు. బేల మండలం రేణుగుడ గ్రామానికి చెందిన జాదవ్ దేవరావ్ గఅనే వ్యక్తి 2019 సంవత్సరంలో ఐసీఐసీఐ బ్యాంకు ఆదిలాబాద్ లో తన ఐదు ఎకరాల పొలాన్ని మాడిగేజ్ చేసి, కిసాన్ క్రెడిట్ మాడిగేజ్ లోన్ రూ.3,40,000 రుణాన్ని తీసుకున్నాడు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది. చివరి వడ్డీ 2024 మే నెలలో చెల్లించారు. అక్టోబర్ లో చెల్లించాల్సిన వడ్డీ చెల్లించలేదు. దీనికై బ్యాంక్ అధికారులు ప్రతిసారి ఫోన్ చేయడంతో మనస్థాపానికి చెంది ఆత్మహత్య చేసుకున్నాడని జాదవ్ దేవరావ్ కొడుకు ఆకాష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టినట్లు సీఐ తెలిపారు. విచారణ నిమిత్తం మావాల పోలీసులు ఐసీఐసీఐ బ్యాంకు వెళ్లి అక్కడ బ్యాంక్ మేనేజర్, బ్యాంక్ సిబ్బందిని విచారించగా జాదవ్ దేవరావు బ్యాంకులో రుణం తీసుకున్న వాస్తవమేనన్నారు. అయితే అతడికి వడ్డీ చెల్లించాలని బ్యాంకు నుంచి గాని సిబ్బంది నుంచి గాని ఎలాంటి ఒత్తిడి తెలియదన్నారు. బ్యాంకు డిఫాల్ట్ లిస్టులో కూడా అతడి పేరు లేదన్నారు. అతని ఇంటికి గానీ అతనికి గానీ బ్యాంకు వడ్డీ కట్టాల్సిందిగా ఏలాంటి వేధింపులకు పాల్పడలేదని తెలిపినట్లు సీఐ వివరించారు. బ్యాంకులో ఉన్న సీసీ కెమెరాల ఆధారంగా విచారణ చేపట్టిన పోలీసులు కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలిచారు. జాదవ్ దేవరావు పురుగుల మందు బ్యాంకు బయట తాగి, తర్వాత లోపలికి వచ్చి తాగినట్లు రికార్డు అయిందన్నారు. విచారణలో జాదవ్ దేవరావు బ్యాంక్ కి వచ్చిన తర్వాత బ్యాంక్ అధికారులతో కానీ అక్కడ సిబ్బందితో మాట్లాడినట్టు గాని, వాగ్వాదం చేసుకున్నట్లు గాని జరగలేదన్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయని కోణంలో విచారణ చేపట్టిన పోలీసులు అతడి భార్య కు కిడ్నీ సమస్య వంటి అనారోగ్య సమస్యలు ఉన్నట్లు తెలిసిందన్నారు. జాదవ్ దేవరావు కొడుకు ఆకాశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు, పంచనామా నిర్వహించి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు పేర్కొన్నారు. అయితే ఇప్పటివరకు జరిగిన విచారణలో బ్యాంక్ అధికారుల ఒత్తిడి ఉన్నట్లు తేలలేదు. అయితే ఎందుకు ఆత్మహత్య చేసుకున్నారని కోణంలో పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ చేపడుతున్నట్లు ఫణిదర్ తెలిపారు. పూర్తి విచారణ అనంతరం బ్యాంకు అధికారులపై చేసిన ఆరోపణలు నిజమైతే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

కలంజ్యోతి
3
ఆదివారం 19.01.2025 Local News

# రేపటిలోగా క్షేత్రస్థాయి పరిశీలన పూర్తిచేయండి

## కలెక్టర్ అభిలాష అభినవ్

**కలంజ్యోతి, నిర్మల్ :**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయబోయే వివిధ పథకాలకు అర్హులైన వారి ఎంపిక క్షేత్రస్థాయి పరిశీలన సోమవారం లోగా పూర్తి చేయాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. నిర్మల్ జిల్లా కుంటాల మండలం లింబా (కే) లో సర్వే బృందాల క్షేత్రస్థాయి పరిశీలనను ఆమె శనివారం తనిఖీ చేశారు. వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు అవలంభిస్తున్న విధానాలను, సర్వే బృందాలు సేకరిస్తున్న వివరాలను కలెక్టర్ పరిశీలించారు. గ్రామ శివారులోని ఆయా సర్వే నంబర్లలోని రైతుల పట్టా భూముల, అసైన్డ్ స్థలాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి పరిశీలన లో సేకరించిన వివరాలను రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. త్వరితగతిన ప్రక్రియను పూర్తి చేయాలని, తప్పిదాలకు తావు లేకుండా, పారదర్శకంగా లబ్ధిదారుల జాబితా రూపొందించాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో క్షేత్ర స్థాయి పరిశీలన కొనసాగుతోందని తెలిపారు. ముఖ్యంగా రైతు భరోసా పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతుకు లబ్ధి చేకూర్చేందుకు వీలుగా సాగుకు యోగ్యమైన భూములను సర్వే నెంబర్ల వారీగా



క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా నిర్ధారించడం జరుగుతోందన్నారు. ఆహార భద్రతా కార్డులను అర్హత కలిగిన కుటుంబాలకు అందించేందుకు మార్గదర్శకాలకు అనుగుణంగా అధికార బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపు తున్నాయన్నారు. ఈ నెల 20వ తేదీ నాటికి ఆయా పథకాల కింద అర్హులైన వారి జాబితాలను రూపొందించి, 21 నుండి 24 లోగా వరకు ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మండల స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణలో నిర్వహించనున్న గ్రామ సభ లలో వాటిని ప్రవేశపెట్టి చదివి వినిపించాలన్నారు. గ్రామ సభ ఆమోదంతో లబ్ధిదారుల వివరాలను సంబంధిత పోర్టల్ లో నమోదు చేస్తామన్నారు. 26న ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలుకు శ్రీకారం చుట్టి లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చనుందని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు కుంటాల మండల కేంద్రంలోని పశు వైద్య శాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బైంసా ఆర్డీఓ కోమల్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. రాజేందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, డి ఎస్ ఓ కిరణ్ కుమార్, తహసీల్దార్ అజీజ్, తదితరులు ఉన్నారు.



# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

## హత్నూర ఎస్ఐ సుభాష్

**కలంజ్యోతి, నర్సాపూర్ :** ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని హత్నూర ఎస్ఐ సుభాష్ పేర్కొన్నారు శనివారం నాడు నర్సాపూర్ నియోజకవర్గంలోని హత్నూర మండల పరిధిలోని దౌల్తాబాద్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఎస్ఐ సుభాష్ ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ నిర్వహించడంతోపాటు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు వాన దారులు లైసెన్స్ తో పాటు ఇన్సూరెన్స్ హెల్మెంట్ వెహికల్ పేపర్స్ కలిగి ఉండాలని ఆయన అన్నారు మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు ట్రాఫిక్ నియమాలకు అనుగుణంగా నడుచుకోవాలని హత్నూర్ ఎస్సై సుభాష్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో హత్నూర ఏఎస్ఐ దుర్గయ్య సిబ్బంది పాల్గొన్నారు.



# జల్లి గ్రామంలో అధికారుల సర్వే

**కలంజ్యోతి, చెన్నారావుపేట :**
వరంగల్ జిల్లా జల్లి గ్రామంలో అధికారులు సర్వేను నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు వంటి నాలుగు పథకాలపై గ్రామంలో శనివారం సర్వే చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాలుగు అధికార బృందాలు రావాల్సి ఉండగా మూడు బృందాలు మాత్రమే వచ్చాయి. రైతు భరోసా కార్యక్రమం ఏఈఓ కల్యాణి ఆధ్వర్యంలో జరుగగా, కొత్త ఆహార భద్రత కార్డులు పరిశీలన ఆర్ఐ రషీద్, వీఆర్ఏ శివ ఆధ్వర్యంలో, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా టీఏ మనోహర్, ఎఫ్ఏ మర్రి సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన అధికారులు గ్రామంలో సర్వే చేయకపోవడంపై గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ఎంపీడీఓను వివరణ అడగగా ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన వివరాలు అధికారులకు ఇంకా అందలేదన్నారు. అందిన వెంటనే ఇండ్లకు సంబంధించిన సర్వేను చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో ఎమ్మార్వో, మండల స్పెషల్ ఆఫీసర్, గ్రామ స్పెషల్ ఆఫీసర్, గ్రామ ఇంచార్జ్ కార్యదర్శి వీరన్న, జల్లి కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లాలో బాలుడి హత్య



**కలంజ్యోతి, నిర్మల్ :**
నిర్మల్ జిల్లా నిర్మల్ రూరల్ మండలం చిట్యాల గ్రామంలో రిషి అలియాస్ ప్రశాంత్(12) అనే బాలుడిని బండ రాయితో మోది హత్య చేసిన ఘటన వెలుగుచూసింది. మృతుడు స్థానికంగా ఉన్న కల్లు దుకాణంలో పని చేస్తున్నాడు. గ్రామంలోని చింతల చెరువు ప్రాంతంలో బాలుని మర్మాంగాలపై బండ రాయితో మోది హత్య చేసినట్లు గుర్తించారు. కాగా, శనివారం ఉదయం గ్రామస్తులు చెరువు వైపు వెళ్లినపుడు మృతదేహాన్ని గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం తెలిసిన వెంటనే ఎస్పీ జానకి షర్మిల ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ క్లూస్ బృందం, డాగ్ స్క్వాడ్ సహాయంతో త్వరలోనే నిందితులను పట్టుకుంటామని అన్నారు.



# కారు బోల్తా - ఇద్దరి మృతి

**కలంజ్యోతి, నిర్మల్ :**
నిర్మల్ నియోజకవర్గం మామడ మండలం బురుగు పల్లి సమీపంలో 44వ జాతీయ రహదారిపై శనివారం రాత్రి కారు బోల్తా పడి ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. మధ్యప్రదేశ్ నుండి శ్రీశైలం వెళుతున్న ఈ కారు అడ్డుగా వచ్చిన కోతిని తప్పించే ప్రయత్నంలో బోల్తా పడినట్లు తెలుస్తోంది. కాగా ఈ ఘటనలో విజయ్(65) అక్కడికక్కడే మృతి చెందారు. సునీత(55) నిర్మల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు.





# రేషన్ కార్డు సర్వే పరిశీలించిన ఆర్డీవో

**కలంజ్యోతి, మల్యాల :**
మల్యాల మండలంలో జరుగుతున్న రేషన్ కార్డు సర్వే ప్రక్రియను శనివారం ఆదివారం ఆర్డీవో మధుసూదన్ పరిశీలించారు. ఈ నెల 20 వరకు సర్వే పూర్తి చేయాల్సి ఉండడంతో అధికారులు వేగవంతంగా ప్రక్రియను చేపట్టారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మునీందర్, ఆర్ఐ రాణి, ఆయా పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.




## మల్యాలలో ఉపాధి హామీ
## సామాజిక తనిఖీ ప్రజావేదిక
### రూ. 25 వేల రికవరీకి ఆదేశాలు

**కలంజ్యోతి, మల్యాల :**
మల్యాల మండలంలోని 19 గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులపై శనివారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో 15 వ విడత సామాజిక తనిఖీ (ప్రజా వేదిక) నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ డీఆర్డీఓ మదన్మోహన్ సమక్షంలో ఏప్రిల్ 2023 24 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 4కోట్ల 57 లక్షల 29,440 ఖర్చుతో వివిధ రకాల పనులు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. అయితే వివిధ అవకతవకలపై సంబంధిత అధికారులు, సిబ్బంది నుంచి రూ. 25,390 రికవరీకి ఉన్నతాధికారులు ఆదేశించారు. ఇకపై ఎలాంటి అవకతవకలు జరగకుండా పారదర్శకంగా పనులు చేపట్టాలని సూచించారు. ఇదిలా ఉండగా, పంచాయితీ రాజ్ శాఖ ద్వారా రూ. 3 కోట్ల 30 లక్షలతో చేపట్టిన పనులకు సంబంధించిన రికార్డులను సంబధిత అధికారులు సమర్పించలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డివిఓ దేవేందర్ రెడ్డి, ఎంపీడీవో స్వాతి, ఎంపీఓ ప్రవీణ్, ఏపిఓ శ్రీనివాస్, ఈజీ మనోజ్, సోషల్ ఆడిట్ ఎస్టియం అంజాద్ ఆలీ, ఎస్ఆర్పి సుశీల, టి ఏ లు జలపతి, లావణ్య, పంచాయతీ సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మెట్లు పాల్గొన్నారు.



## టీఎంటీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

**కలంజ్యోతి, జగిత్యాల : తెలంగాణ మోడల్ స్కూల్ ( టీఎంటీయూ) టీచర్స్ యూనియన్ క్యాలెండర్ ను శనివారం జగిత్యాల జిల్లా విద్యాధికారి కే.రాము ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ శివకృష్ణ, స్టేట్ సెక్రటరీ బోగ సురేందర్, రాష్ట్ర నాయకులు ప్రవీణ్ కుమార్, మహేష్, వినోద్, జిల్లా అధ్యక్షులు రాజేందర్, జిల్లా సెక్రటరీ సందీప్ కుమార్ పాల్గొన్నారు.**

# కబ్జా చేస్తే కఠిన చర్యలు

### జగద్గిరిగుట్టలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటన
### కబ్జాకు గురైన ప్రభుత్వ భూమి పరిశీలన
### త్వరలోనే పూర్తిగా విచారించి చర్యలు తీసుకుంటాం



**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :**
జగద్గిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ భూముల కబ్జాలను హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ శనివారం పరిశీలించారు. కుత్బుల్లాపూర్ మండలంలోని సర్వే నెంబర్ 348/1 లో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం కు 11 ఎకరాల ఎండోమెంట్ ప్రభుత్వ భూమి ఉంది ఈ భూమిలో కొంత మేరకు కబ్జాలకు గురై స్థిర నివాసాలు ఏర్పరుచుకోగా మరికొందరు కుల సంఘాల పేరుతో పెద్ద మొత్తంలో ఎండోమెంట్ భూమిని తమ ఆధీనంలోకి తీసుకొని పహరీలు నిర్మించారు. కొండపై శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం కు ఎదురుగా గల గోవింద రాజు స్వామి టెంపుల్ నీటి కొలను కొందరు వ్యక్తులు కబ్జాలు చేస్తున్నారని ఆలయ ప్రధాన అర్చకుడు వీడియోలు సోషల్ మీడియాలో షేర్ చేశాడు. ఇది వైరల్ గా మారడంతో స్పందించిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ శనివారం ఆ టెంపుల్ పరిసరాలను పరిశీలించి కోనేరు కబ్జాపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం జగదిరిగుట్టలో కుల సంఘాల పేరుతో వెలసిన ప్రహరీలను నిర్మాణం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట విరుద్ధంగా నిర్మించిన కుల సంఘాల ప్రహరీలను పూర్తి చేస్తామని వారిపై చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామని తెలిపారు త్వరలోనే అక్రమ నిర్మాణాలను గుర్తించి వాటిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. కబ్జా చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించమని తెలిపారు. పరికిచెరువు కబ్జాలకు గురవుతుందని తమ దృష్టికి వచ్చిందని వాటిని సైతం పరిగణలోకి తీసుకొని అన్నిటిపై సరైన విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో హైడ్రా, రెవిన్యూ, ఇరిగేషన్, దేవాదాయ శాఖ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భూ ఆక్రమణ దారులపై కఠిన చర్యలు

### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్

**కలంజ్యోతి, నర్సంపేట :**
వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలాన్ని కొంతమంది వ్యక్తులు చదును చేసి ఆక్రమించుకోవాలని ప్రయత్నం చేస్తుండడంతో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూమిని సంక్రాంతి సెలవుల్లో ఎవరూ లేని సమయంలో కొందరు వ్యక్తులు ఆక్రమించడానికి చదును చేశారు. ఈ విషయాన్ని డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించారు. ఘటన స్థలాన్ని స్థలాన్ని పరిశీలించాలని తనకు సూచించినట్లు తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభి



వృద్ధి కోసం ఎమ్మెల్యే ఎఫ్డీఎఫ్ నిధుల నుంచి కాంపౌండ్ నిర్మాణానికి రూ.15 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. నూతన తరగతి గదుల నిర్మాణానికి మరో రూ.20 లక్షలు కేటాయించారన్నారు. ఈ గదుల నిర్మాణ కూడా పూర్తయినట్లు తెలిపారు. మరో మూడు గదుల నిర్మాణానికి ప్రతిపాదనలు కూడా పంపినట్లు తెలిపారు. ప్రభుత్వ విద్య సంస్థలను కాపాడాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో వాటి అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలాన్ని ఆక్రమించిన విషయాన్ని రెవెన్యూ అధికారులకు తెలినట్లు వెల్లడించారు. ఆక్రమార్కులు ఎవరైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములు కబ్జా చేయాలనుకునే వారికి చట్ట ప్రకారం శిక్ష పడేలా చూస్తామని పాల్వాయి తెల్చిచెప్పారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ యువజన గ్రామ అధ్యక్షుడికి పరామర్శ

**కలంజ్యోతి, చెన్నారావుపేట :**
చెన్నారావుపేట మండల కేంద్రం గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు లక్క రాజుని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి శనివారం పరామర్శించారు. రాజు మాతృ మూర్తి మృతిచెందాగా ఆమె మృతదేహాని నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మండల ఉప అధ్యక్షుడు నన్నెబోయిన రమేష్ యాదవ్, మెంతుల రమేష్, చెవ్వ బక్కన్న, గుంజె రమేష్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మగాడి తోడు లేకున్నా బాగానే ఉన్నా..

హైదరాబాదీ బ్యూటీ టబు బాలీవుడ్ లో వరుస చిత్రాలతో దూసుకుపోతున్నారు. విభిన్నమైన క్యారెక్టర్లను పోషిస్తూ కెరీర్ ను కొనసాగిస్తున్నారు. 53 ఏళ్ల వయసు వచ్చినా తరగని అందం ఆమెది. మరోవైపు పెళ్లి చేసుకోకుండా టబు ఒంటరిగా జీవితాన్ని గడుపుతున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పెళ్లి గురించి ఆమె స్పందిస్తూ... తనకు పెళ్లి అవసరం ఏముందని టబు ప్రశ్నించారు. మగాడి తోడు లేకుండా బాగానే ఉన్నానని చెప్పారు. మగాడి అవసరం పడక గదిలో అవసరమొస్తుంది కానీ... జీవితంలో కాదని అన్నారు. ఆమె చేసిన బోల్డ్ కామెంట్స్ పై కొందరు పాజిటివ్ గా స్పందిస్తే... మరికొందరు  మాత్రం విమర్శలు గుప్పిస్తున్నారు.

